తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
13 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

## భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా

# రాజన్న ఆలయ అభివృద్ధి

- ❍ శృంగేరి పీఠాధిపతుల సూచనలతో శాస్త్ర ప్రకారం విస్తరణ పనులు
- ❍ రాజన్న ఆలయ మూసివేత ఉండదు.. స్వామివారికి నిత్య పూజలు కొనసాగుతాయి
- ❍ రాజన్నకు మొక్కులు, ఇతర పూజలకు భీమేశ్వరాలయంలో అన్ని ఏర్పాట్లు
- ❍ ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరూ సహకరించాలి:ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




**వేములవాడ (జనంసాక్షి):** భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై ఆలయ ఆవరణలోని చైర్మెన్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్ ఆదివారం మాట్లాడారు.శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి, వాస్తు, పండితులు, అర్చకులు పట్టణ ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు మొదలు అయ్యాయని వివరించారు. రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు ఇటీవల ప్రారంభించామని వివరించారు. రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి కల్పించాలని ఉద్దేశంతో ఆలయ అభివృద్ధి, విస్తరణ నేపథ్యంలో భీమేశ్వరాలయంలో మొక్కులు, ఇతర పూజలు చేసుకునేందుకు రూ. 3. కోట్ల 48 లక్షలతో ఏర్పాట్లు చేశామని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు యధావిధిగా అన్ని పూజలు, అభిషేకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాజన్న ఆలయంలో భారీ యంత్రాలతో పనులు జరిగే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తుల భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశామని తెలిపారు.రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ అనేది భక్తుల ఎజెండా అని పేర్కొన్నారు. భక్తుల కోసం ఎవరు ఎలాంటి సూచనలు చేసిన తప్పకుండా గౌరవిస్తామని స్పష్టం చేశారు.అందరి సలహాలు సూచనల మేరకు పనులు చేపడుతామని విప్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేయిస్తున్న పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న మొక్కులు భీమన్నకా ?

- ❍ ఆలయం మూసివేస్తే.. పంచకట్టుకొని వచ్చి తెరుస్తాం
- ❍ప్రభుత్వ నిర్ణయం మార్చుకోవాలి:కేంద్ర మంత్రి బండి సంజయ్



**వేములవాడ, అక్టోబర్ 12 (జనంసాక్షి):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల దృష్ట్యా ఆలయంలో దర్శనాలు నిలిపివేసి భీమన్న గుడిలో రాజన్న మొక్కులు చెల్లించుకునేందుకు ఏర్పాట్లు చేసినందుకు కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. రాజన్న మొక్కలు భీమన్నకు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. బిజెపి నాయకులతో టెలికాన్ఫరెన్స్లో మాట్లాడిన ఆయన భక్తుల మనోభావాలను భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆలయం మూసివేస్తే పంచలు కట్టుకొని వచ్చి మరి తలుపులు తీరుస్తామన్నారు. ఫైరింగ్ చేస్తారో, లాటి ఛార్జ్ చేస్తారు చూద్దామని హాట్ గా కామెంట్ చేశారు. ప్రభుత్వానికి రెండు రోజుల సమయం ఇస్తున్నామని ఆలోపు నిర్ణయం మార్చుకోకపోతే ఏం చేయాలో అది చేస్తామన్నారు. అయితే ఆలయ అభివృద్ధికి అడ్డు కాదని తప్పకుండా సహకరిస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

### రాజన్న ఆలయ అభివృద్ధితో భక్తుల్లో అయోమయం



మరోవైపు దర్శనాలపై అధికారులు స్పష్టత ఇవ్వక పోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజన్న ఆలయం అభివృద్ధి, విస్తరణ పనుల్లో భాగంగా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు కల్పించేందుకు శనివారం అధికారులు ఏర్పాటు చేశారు. రాజన్న ఆలయంలో పూజ కైంకర్యాలు అర్చకులు ఏకాంతంగా ఎప్పటిలాగే నిత్యం జరుగుతాయని ఆలయ అధికారులు ఉత్తర్వుల పేర్కొన్నారు. దీంతో దర్శనాలు నిలిపివేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వార్త వైరల్ అయింది. ఈ క్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఆదివారం, సోమవారం దర్శనాలు కల్పించాలని సూచించడంతో యధావిధిగా దర్శనాలు కొనసాగుతున్నాయి.

### మేడారం, శివరాత్రి జాతరల తర్వాత

## రాజన్న ఆలయాన్ని మూసి వేయండి

- ❍ భీమేశ్వరాలయంలో నత్త నడకన సాగుతున్న తాత్కాలిక పనులు
- ❍ మరో మూడు నెలల దాకా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే సహించేది లేదు
- ❍ బీఆర్ఎస్ పట్టణ శాఖ డిమాండ్



**వేములవాడ (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని అభివృద్ధిలో భాగంగా సమ్మక్క, సారక్క, మహాశివరాత్రి జాతర తర్వాత మూసివేసి అభివృద్ధి చేస్తే భక్తుల మనోభావాలను కాపాడిన వారవుతారని బిఆర్ఎస్ పట్టణ శాఖ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఆదివారం భీమేశ్వర ఆలయంలో భక్తులకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కోడె మొక్కు, అర్జిత సేవల భక్తులకు ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ నిన్నటి రోజున ఆలయ అధికారులు, ప్రభుత్వ విప్ భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు, అర్జిత సేవలు ఏర్పాటు చేశామని ప్రకటనలు చేసి, తీరా సాయంత్రంలోపే రెండు రోజుల్లో గుడి మూసివేస్తామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు.

మిగతా 5లో

# దళారులను నమ్మి మోసపోవద్దు

### ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి..




**కోనరావుపేట(జనంసాక్షి):** దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన పంటను విక్రయించాలని కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను అమ్మకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ,ఐకేపి, సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించాలని అన్నారు.పరిసర ప్రాంత రైతు సోదరులకు కోనరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మాట్లాడుతూ ప్రత్తి రైతులకు ముఖ్యంగా తెలియచేయునది మధ్య దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలు త్వరలోనే ప్రారంభించబడ్తాయి కావున ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర కు విక్రయించగలరు. రైతు సోదరులు గమనించవలసిన విషయం.ప్లే స్టోర్ లో కబాస్ కిషన్ ఆప్ డౌన్లోడ్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకొని సీసీఐ ద్వారా అమ్మకాలు చేసుకోవాల్సినదిగా కోరుచున్నాను.మండలం లో రైస్ మిల్లర్లు కానీ మధ్య దళారులు కాని లైసెన్సులు మరియు లైసెన్సు రినివ్ లేకుండా కార్యకలాపాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం లో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు మన నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు జరుగుతున్నాయని అన్నారు.

## పలు కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని పిల్లిపల్లె గ్రామానికి చెందిన రాచకొండ గట్టమ్మ ఇటీవల మరణించిన విషయం తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆదేశాల మేరకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య వారి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి 50కిలోల బియ్యం అందజేశారు. పెంచికల్ పేట గ్రామ పంచాయతి పరిధిలోని ఇరుగురాల చిన్న వెంకటి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు ఫౌండేషన్ సభ్యులు అందజేసారు. కమాన్ పూర్ జి పి గణేష్ నగర్లో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన తాటికొండ తనూజ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేని విషయం తెల్సిన ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబానికి 25 కిలోల రైస్ బ్యాగ్ అందజేసారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, ఇరుగురాల మహేందర్ ఇరుగురాల రమేష్, పెగడపల్లి రాకేష్, జనగామ రమేష్, ఇరుగురాల లక్ష్మణ్, సమ్మెట శేఖర్ తదితరులు పాల్గొన్నారు. సహకారం అందిస్తున్న సుందరం ఫౌండేషన్ సభ్యులకు, అలాగే సుందరం ఫౌండేషన్ ఫౌండర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామికి బాధితుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో “ఓట్ చోర్” కార్యక్రమం

**జమ్మికుంట, అక్టోబర్ 12 (జనం సాక్షి) :** ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు సూచన మేరకు జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో బ్లాక్,పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీల నాయకులు,కార్యకర్తలు జమ్మికుంటలో “ఓట్ చోర్”కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి పరిపాలన వచ్చాక ప్రజల ఓటును బిజెపి చోర్ చేస్తూ అధికారంలోకి రావడం జరుగుతుందని మా ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ ఆధారాలతో భారత ఎలక్షన్ కమిషన్ కు పలుమార్లు సమర్పించడం జరిగిందన్నారు. అలాగే ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును ఎవరు చోర్ చేయకుండా కాపాడాలని భారత ఎలక్షన్ కమిషన్ కు ప్రజల ద్వారా సంతకాలు సేకరించి పంపించే భాగంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి వారి సంతకాలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. భారత్ ఎలక్షన్ కమిషన్ కు ప్రతి పౌరుల ఓటర్ కార్డు ఫోటోతో సహా ప్రదర్శించాలని, ఓటును తొలగించడానికి అతని అఫిడవిట్ లేనిది ఓటును తొలగించరాదని ఎలక్షన్ కమిషన్ ను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి,జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య,మార్కెట్ మాజీ డైరెక్టర్ సలీం, పింగిలి రమేష్, రాకేష్ ,మాజీ పట్టణ ఉపాధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల మోహన్, జమ్మికుంట మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ పొన్నగంటి రవీందర్,ఎండ్.సలీం, పిట్టల రమేష్, నరిగే సుమన్ దొగ్గల భాస్కర్, గుర్రపు ప్రవీణ్, ముద్దమల్ల రవి,అజయ్ గౌడ్, చెంచాల శ్రీనివాస్,తిరుపతి శ్రీనివాస్, కట్ట దేవేంద్ర చారి,నల్లగాషా కొమురయ్య, దొడ్డే నవీన్, ఆడెపు కిరణ్, మంద అశోక్ గౌడ్, గుల్లి కొలుగూరి , కోడిగుడి మొగిలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఆయుర్వేద నాచురోపతి వైద్య శిబిరం విజయవంతం



**మంథని, (జనంసాక్షి) :** కీళ్ల నొప్పులు, వెన్నెముక సమస్యలను ప్రకృతి,ఆయుర్వేద వైద్యం తో పరిష్కారం అవుతాయని శరణ్య యాదవ్, డా.శ్రీనివాస్ లు తెలిపారు. ఆచార్య రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రకృతి చికిత్సలయం - పంచగవ్య ఆయుర్వేద యోగ వెల్నెస్ సెంటర్ ఆర్వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉచిత ఆయుర్వేద, నాచురోపతి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో ప్రసిద్ధ ప్రకృతి వైద్య నిపుణులు డా. శ్రీనివాస్ మరియు డా. శరణ్య యాదవ్‌లు, ప్రజలకు ఉచిత వైద్య సలహాలు, పరీక్షలు చేసిన అనంతరం ఉంచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో కీళ్లవాతం, మోకాళ్ళ నొప్పులు, వెన్నుపూస సమస్యలు, మెడ నొప్పి, నడుము నొప్పి, భుజనొప్పి, సయాటీకా మొదలైన అనేక దీర్ఘకాలిక వ్యాధులకు సహజ వైద్య పద్ధతుల ద్వారా చికిత్సలు అందించడమైంది. ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో జీవనశైలి వల్ల కలిగే అనేక ఆరోగ్య సమస్యలకు ప్రకృతి ,ఆయుర్వేద చికిత్సలు అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తున్నాయి. సరైన ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ప్రకృతి ఆధారిత మార్గాల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు వాలంటీర్లు, సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యంగా సాగింది.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

మంథని, (జనంసాక్షి) : వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ సామల కిరణ్ జి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగం గా ఆర్ ఎస్ ఎస్ కమాన్ పూర్ ఖండ ఆధ్వర్యంలో పద సంచలన్ నిర్వహించారు. కమాన్ పూర్ పుర వీధుల గుండా సంఘ కార్యకర్తలు ఘన వేష లో, ఘోష్ నిర్వహించారు. సామల కిరణ్ జి మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుం దని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఖండ కార్యవహ్ బత్తుల అరుణ్ కుమార్, జంగపల్లి సారయ్య,మట్ట శంకర్, జంగపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కమాన్ పూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**మంథని, (జనంసాక్షి) :** ఈనెల 13 సోమవారం రోజున పెద్ద పల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని విజయ క్లినిక్.. డాక్టర్ విజయ్ కుమార్ హాస్పిటల్ వద్ద మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ విజయ క్లినిక్ డాక్టర్ విజయకుమార్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ విజయ కుమార్ కోరారు.

## తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హుజురాబాద్ అధ్యక్షులుగా ఉస్మాన్ పాషా



**హుజురాబాద్, అక్టోబర్ 12 ( జనం సాక్షి) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ హుజురాబాద్ మండల శాఖ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల నిర్వహణ అధికారిగా పి నాగమోహన్, నిర్వహణ అధికారులు జాలి మహేందర్ రెడ్డి, రామచంద్రరావు, ఎన్నికల పరిశీలకులు బి నరేందర్ సమక్షంలో నిర్వహించగా హుజురాబాద్ మండల అధ్యక్షునిగా ఎండి ఉస్మాన్ పాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీ జీ జయవర్ధన్, కోశాధికారిగా కె దుర్గాజీ, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గా లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ గా ఏ ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ గా చారు దత్తు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి రాజయ్య, జాయింట్ సెక్రటరీగా జె రామిరెడ్డి, పబ్లిసిటీ సెక్రటరీ మాడిశెట్టి నరసయ్య, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్స్ గా పి. లక్ష్మీనారాయణ, పి. గణపతి రెడ్డి, కె శ్రీహరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికురాలకు ఆర్థిక సాయం

**రుద్రంగి అక్టోబర్ 12 (జనం సాక్షి)** రుద్రంగి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికురాలు నేరెళ్ల లక్ష్మి ఇటీవల విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు గ్రామపంచాయతీ ట్రాక్టర్ కిందపడి కాలుకు తీవ్ర గాయాలు కావడంతో ఆదివారం బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో 3 వేల ఐదు వందలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విధులు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ పై నుండి పడి కాలుకు తీవ్ర గాయాలు కావడంతో పార్టీ తరపున ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వ పరంగా గ్రామపంచాయతీ అధికారులు ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. అలాగే దాతలు ముందుకు వచ్చి పారిశుద్ధ కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, నాయకులు గంగం మహేష్, కంటే రెడ్డి, బోయిని చంద్రయ్య,దుబ్బ రవి, సింగారపు గంగరాజం తదితరులు ఉన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో చెట్ల పొదల తొలగింపు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ రోడ్డులో ఇరువైపుల రోడ్డుపైకి విస్తరించిన చెట్ల పొదలను, ప్రశాంత్ నగర్ వైపు లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో ఆదివారం ట్రాక్టర్ తో తొలిగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కోశాధికారి డాక్టర్ విజయ్ కుమార్ ల ఆర్థిక సహకాంింతో ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ పర్యవేక్షణలో చెట్ల తొలిగింపు కార్యక్రమం నిర్వహించారు. పోలీసు స్టేషన్ రోడ్డులో నక్క శంకర్ ఇంటి నుండి పెద్దపల్లి – మంథని ప్రధాన రహదారి వరకు ఈ చెట్ల తొలిగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఎస్ ఐ కొట్టె ప్రసాద్, ఏఎస్ఐ సజ్జనపు చొక్కయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న భక్తులకు యధావిధిగా దర్శనం కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలి



**మేడిపల్లి,అక్టోబర్12(జనంసాక్షి):**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీ నిరసన కార్యక్రమంలో బిజెపి పార్టీ పార్లమెంటు కో-కన్వీనర్ దశరథ రెడ్డి, రెండు మండలాల అద్యక్షులు చిట్యాల సురేష్.నాగం శివకుమార్ లు మాట్లాడుతూ,దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి వంకతో దేవస్థానాన్ని మూసివేసి నిత్య దర్శనన్ని రద్దు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తుందని,బీజేపీ పార్టీ దేవస్థానం అభివృద్ధికి ఎప్పుడు వ్యతిరేకం కాదు అని అభివృద్ధి పేరు చెప్పుకొని ఆలయం మూసి నిత్య దర్శనం రద్దు చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేయాలని,లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గతంలో యాదగిరి లక్ష్మి నరసి ంహ స్వామీ దేవాలయం అభివృద్ధి చేసినప్పుడు కానీ,ఆంధ్రలో ఉన్న శ్రీ సిద్ది వినాయక ఆలయ అభివృద్ధి చేసినప్పుడు కానీ ఎప్పుడు కూడా ఆ ఆలయాలను ముసివేయకుండ నిత్య దర్శనం చేసుకునే భక్తులకు ఏలాంటి ఆటంకాలు కలుగకుండా దర్శనం చేసుకునే విధంగా సౌకర్యాలు కల్పించారు. అభివృద్ధి వంకతో కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని ఎందుకు ముసివేస్తున్నారో భక్తులకు అంతు చిక్కడం లేదని అన్నారు.భక్తులకు ఎదవిధిగా దర్శనం కల్పిస్తూనే అభివృద్ధి పనులు చేపట్టాలని మేడిపల్లి,బీమరం మండలాల బీజేపీ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి జె పి తాజా మాజీ ప్రతినిధులు, అద్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజే పై దాడిని సభ్య సమాజం ఖండించాలి



### విద్యావంతులు, దళిత నాయకులు నాచుపల్లి ఎడ్ల శంకర్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 12 (జనం సాక్షి) :**భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై న్యాయవాది కిషోర్ దాడి చేయడాన్ని యావత్ సభ్య సమాజం ఖండించాలని విద్యావంతులు, దళిత నాయకులు నాచుపల్లి ఎడ్ల శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆదివారం అయన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఒక న్యాయవాది తన బూటు కాలును సీజేపై విసరడమంటే రాజ్యాంగంపై బూటు కాలు విసరడమేనని, దీన్ని ఖండిస్తూ అతనిపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశ అత్యున్నత న్యాయస్థానమయిన సుప్రీంకోర్టులో ప్రజలందరికీ మేలు చేకూర్చే విధంగా అత్యున్నత న్యాయమూర్తి జస్టిస్ గబాయ్ పైన దాడి చేయటం భారత న్యాయ వ్యవస్థ పైన, భారత రాజ్యాంగం పైన దాడి చేయడంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. భారత రాజ్యాంగానికి అనుగుణంగా రూపొందించిన న్యాయ సూత్రాలను అమలు జరిపే క్రమంలో భారత రాజ్యాంగాన్ని, లౌకిక భావాలను దేశ సార్వభౌమత్వాన్ని కించపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా ఇదే పద్ధతుల్లో దాడులు చేస్తామని హెచ్చరించడమంటే ఈ దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా సిద్ధాంతానికి అనుగుణంగా మతోన్మాద భావజాలం తోటి భారతర రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలో భాగంగానే ఈ దాడి జరిగినట్లు ఆయన అన్నారు. దాడి చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించినప్పుడే భారత రాజ్యాంగం పైన సరైన నమ్మకం ప్రజలకు కలుగుతుందని ఆయన తెలిపారు. ఇంతటి దుశ్చర్యకు పాల్పడినప్పటికీ న్యాయశాఖ మంత్రి కానీ, ప్రధానమంత్రి కానీ ఈ ఘటనపై మాట్లాడకపోవడం వారి ఆలోచన విధానాన్ని తెలియజేస్తుందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉంటే వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గైని భూమేష్, గైని సుధాకర్, శెట్టి బాలయ్య, ఎడ్ల అశోక్, ఎడ్ల పీరాజీ, ఎడ్ల పాండు, ఎడ్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ పండుగ



**ఎడపల్లి, అక్టోబర్ 17 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ పండుగ (ఊర పండుగ )ను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామ పెద్దల సూచనల మేరకు వివిధ తర్ఫలకు నిర్వహించిన దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బలిదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కంజర్ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బర్దిపూర్ ప్రవీణ్, కోశాధికారి ఆకుల సంతోష్, కార్యదర్శి వినాయక్ రాజు, సంఘం ప్రతినిధులు కొప్పుల సదానంద్, కొప్పుల ప్రవీణ్, గడ్డం ఉమాకాంత్, ఆకుల శ్రీనివాస్, ఓం ప్రకాష్, తౌటి ప్రశాంత్, గ్రామ పెద్దలు యోగేష్ దేశ్ ముఖ్, మల్లెపూల శ్రీనివాస్, జనగం మోహన్ రెడ్డి, కటకం పెద్ద సాయిలు, కల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**కథలాపూర్ అక్టోబర్ 12 (జనం సాక్షి )**కథలాపూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం దర్శనం నిలిపివేయడం పైన రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది,భక్తుల మనోభావాలు దెబ్బతిస్తే చూస్తూ ఊరుకోము అని బీజేపీ పార్టీ పక్షాన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి రెడ్డి గోపాల్, బండ అంజయ్య,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,కాసోజీ ప్రతాప్,కంటే రాజం, ఆరే శివ,మరిపెల్లి గణేష్,కల్లెడప్రసాద్,రాజేష్,సునీల్,లింగమూర్తి,సాయిరెడ్డి,ప్రవీణ్,సాయి,సునీల్,శ్రీను,అనీల్,ప్రమోద్, రాజేష్,మహేష్ పాల్గొన్నారు.

## మొర్రాయి పల్లె, చిప్పలపెల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ముస్తాబాద్ అక్టోబర్ 12 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , వడ్ల కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారువరి కోతలు పూర్తిస్థాయిలో మొదలుకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రైతులారా దళారుల , ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వడ్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేరళ స్టడీ సర్కిల్ సెంటర్ ను ప్రారంభించిన చుంచు జితేందర్



**ముస్తాబాద్ అక్టోబర్ 12 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని కేరళ స్టడీ సర్కిల్ సెంటర్ నిర్వాహకులు పెద్ది గారి శ్రీనివాస్ ఏర్పాటు చేశారు. నూతనంగా కేరళ స్టడీ సెంటర్ ను ప్రారంభించిన చుంచు జితేందర్. మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి చదువు ముఖ్యం చదువుతోనే ఏదైనా సాధించవచ్చు ఇంగ్లీష్ నేర్చుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి విదేశాలలో కూడా ఉపాధి అవకాశాలు ఉంటాయి. ఈ యొక్క కోర్సు వలన విద్యార్థినులు, నిరుద్యోగులు కూడా ఇంగ్లీషు నేర్చుకోవచ్చు. నేర్చుకోవడానికి సిగ్గు పడొద్దు అని సూచించారు. నేను ముస్తాబాద్ లో చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మా తండ్రి మల్లేష్ చెప్పినటువంటి ఇంగ్లీష్ వలన ఇవ్వాళ నేను స్టేట్ ర్యాంకు కొట్టగలిగాను అది నేను మా తండ్రి వల్ల సాధించానని నెన్ను గర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. చదువులో పోటీ తరమనేది ఉండాలి అప్పుడే ఎపరీక్షలో అయినా రాగలుగుతం అనే నమ్మకం ఏర్పడుతుంది అన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరగంటి తిరుపతి, రాష్ట్ర కేటీఆర్ సేన అధ్యక్షులు మెంగని మనోహర్, ఎండి జంగిర్ భాయ్, చుంచు మల్లన్న,శ్రీ వాణి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జోసఫ్ ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రముఖులు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక ...గ్రామ అధ్యక్షునిగా గొర్రె రాములు ఎన్నిక



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఆదివారం సంఘ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా గొర్రె రాములు, ఉపాధ్యక్షునిగా బొమ్మల నాగులు, కారడి సాయిలు, ప్రధాన కార్యదర్శిగా మాడు జ్ఞానేశ్వర్, కోశాధికారిగా శంకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ఐక్యంగా ఉండి ముదిరాజ్ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏ గా మార్చటానికి పోరాటం చేయాలని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, మనమెంతో మనకంత అనే నినాదంతో రాజ్యాధికార వాటా కోసంఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పదాధికారులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సదాశివ నగర్ అక్టోబర్ 12 (జనం సాక్షి)** మండలంలోని పద్మాజివాడి గ్రామంలో ఎస్ ఎస్ సి 2008 - 2009 బ్యాచ్ పూర్వ విద్యార్థు అందరూ కలిసినారు .ఉపాధ్యాయుల బృందంలో రమణా , అబ్బాయి, లింగం మొదలగు వారు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి వాళ్లు వివిధ ఉద్యోగాలు సంపాదించారు . వారీలో మంచి కెరియర్ సంపాదించిన వారు కూడా ఉన్నారు. ఒకరికొకరు చిన్ననాటి జ్ఞాపకాలు జ్ఞాపకం చేసుకొని అదే విధంగా మళ్ళీ మళ్లీ కలవాలని కోరుకున్నారు.

# ఆర్థిక చేయూతనందించిన చక్రపాణి



**యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 12 (జనంసాక్షి) :** పట్టణములోని స్థానిక మేయిన్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నివాసం ఉంటూ గత ఐదురోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆర్ఎంపీ బండి మల్లయ్య కుంటుబం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వారి కుటుంబానికి 18వ డివిజన్ ఇంచార్జీ దేవనపల్లి చక్రపాణి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. కీర్తి శేషులు బండి మల్లయ్య వైద్య వృత్తి ద్వారా ఎంతో మంది నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి ప్రకటిం చారు. ఆర్థిక సహాయ చేసిన చక్రపాణిని నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, సింగిరెడ్డి మల్లారెడ్డి, సాంబారా రాజేష్, మారం కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు.

# దూదేకుల,నూర్ భాష,ఫకీర్ కులాలకు అందించే పథకం దరఖాస్తు గడువు పొడిగించాలి



**జమ్మికుంట, అక్టోబర్ 12 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దూదేకుల, నూర్ భాషా,ఫకీర్ కులాల కు అందించే మోపేడ్ వాహనాలు (టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలతో) పాటు వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు రూ.50,000/- అందించే పథకం దరఖాస్తు చేసే గడువు పూర్తి కాకముందే ఎన్నికల కోడ్ వచ్చిందని ఈ పథకమును ఆపినారు.మైనారిటీ కులస్తులు చిన్న చిన్న వ్యాపారాలు,షాపు షాపుకు ఊదు పొగవేయడం,బండి మీద అల్లం రబ్బ,బ్యాండు వాయించడం, చికెన్ సెంటర్ లో పనిచేయడం, బేకరీ షాపుల్లో, మెకానిక్ షాపుల్లో, పరుపులు కుట్టడం, టెంట్ హౌస్ లో డెకరేషన్ వేయడం, పండ్ల బండ్లు (తోపుడు బండి)ఇలా చిన్న, చిన్న పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.చాలా మంది నిరుపేద మైనారిటీలు ఈ పథకముకు ఈ రెండు కులాల ప్రజలు దరఖాస్తు చేసుకోలేదు.ప్రస్తుతం ఎన్నికలు వాయిదా పడినందున దరఖాస్తు గడువును మరల పొడిగిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మైనారిటీ సీనియర్ నాయకులు యం.డి గౌసోద్దీన్,యం.డి అంకూషా, యాకుబ్,సలీం,అఫ్రోజ్,ఇర్ఫాన్,అస్లాం,అక్రం,తదితరులురాష్ట్రప్రభుత్వా న్నికోరుకుంటున్నాను.

## దళిత నాయకులు చుంచు జితేందర్‌ను సన్మానించారు



**ముస్తాబాద్ అక్టోబర్ 12( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల దళిత సంఘాలనాయకులు ,ఎమ్మార్పీఎస్ నాయకులు, సుంచు జితేందర్ ను సన్మానిం చారు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య మాట్లాడుతూ ఉన్నతమైన చదువులు చదివి దేశానికి ప్రజలకు సేవ చేయడానికి చదువు ముఖ్యం అంబేద్కర్ చెప్పినటువంటి కృషి ఇవ్వల్ల మనం అనుభవిస్తున్నాం చదువే ఆయుధం చుంచు జితేందర్ ను ఆదర్శంగా తీసుకోవాలి. ఏ విధంగా కష్టపడి చదివి రాష్ట్రంలో స్టేట్ ర్యాంకు సాధించి దళితుల పులిబిడ్డ మంచి గుర్తింపు తెచ్చినటువంటి జాతిరత్నం చుంచు జితేందర్ లాగా తయారు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ సాకలి రమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోమ్మెట రాజు, చుంచు బాబు, కొల్లూరు శంకర్, కుర సంతోష్, పాల్గొన్నారు

# మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి పరామర్శ

మంథని, (జనంసాక్షి) : ఇటీవల అమెరికాలో దుండగుడి కాల్పుల్లో దుర్మరణం పాలైన పోలే చంద్రశేఖర్ మృతదేహానికి శనివారం బీఎన్ రెడ్డి డివిజన్ టీచర్స్ కాలనీలోని ఆయన స్వగృహంలో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని, అధైర్య పడొద్దంటూ భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతుడి సోదరులకు అర్హతలకు అనుగుణంగా ప్రైవేట్ లో లేదా అవుట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు



# అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ




**యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 12 (జనంసాక్షి) :** అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు. వర్తక సంఘం అధ్యక్షులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి డాక్టర్ గా మల్లయ్య చేసిన సేవలను కొనియాడారు ఎనిమిదవ కాలనీలో నివసించే బండి మల్లయ్య ఇటీవల మృతి చెందగా. కుటుంబ సభ్యులు మల్లయ్య నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మృతుని నివాసంలో ఆదివారం సదాశయ ఫౌండేషన్ కమాన్పూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి కుటుంబానికి 2వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన మృతుని కుమారుడు ఓంకార్, కూతురు చండీశ్వరి పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెళ్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో సదాశయ బాధ్యులు యోగా బాలన్న, పోగుల వీరారెడ్డి, మంద మహేందర్ రెడ్డి, సాంబారి రాజేశ్, వంశీ, బంధుమిత్రులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులను కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్, జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, సలహాదారులు చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అభినందించారు.

# శ్రమకు తగ్గ వేతనం లేని మున్సిపల్ కార్మికుల బతుకులు రాజనర్సు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (జనం సాక్షి)**మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ చేయాలని ఆలోపు పక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్న విధంగా 24000 ఇవ్వాలని కుందారపు రాజనర్సు అన్నారు.రెండో పి ఆర్ సి లో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేతనం నిర్ణయించి ఇవ్వాలని కోరారు.మున్సిపల్ కార్మికులకు కేటగిరి వేతనాలు ఇవ్వాలని,శానిటేషన్ వాటర్ వర్క్స్ ఎలక్ట్రీషన్ ఆఫీసు సిబ్బంది, కంప్యూటర్స్ విభాగం, కార్మికులకు రెండో పి ఆర్ సి లో ప్రత్యేక చోటు కల్పించాలని, రాష్ట్ర కమిటీ సూచన మేరకు జిల్లా కమిటీ ఆదేశానుసారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర కమిటీ సూచన మేరకు జిల్లా కమిటీ ఆదేశానుసారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మున్సిపల్ లో ఆదివారం 5వ మహాసభ జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా కందారపు రాజనర్సు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కార్యదర్శి పాల్గొన్నారు. ఈ మహాసభకు మూడు మున్సిపల్ మున్సిపాలిటీల కార్మికులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేదని వారి బతుకులు మారడం లేదని పాలకులు మారుతున్న మున్సిపల్ కార్మికుల బతుకుల్లో మార్పు మాత్రం జరగడంలేదని మున్సిపల్ కార్మికులు అత్యధికంగా దళితులు మధ్యతరగతి వారు ఈ ప్రజలకు సేవ చేస్తున్నారని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మెని పేస్టోలో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని మున్సిపల్ కార్మికుల టెంట్ల వద్దకు వచ్చి హామీ ఇచ్చారని, రెండు సంవత్సరాలు అవుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు నయా పైసా కూడా పెంచకపోవడం బాధాకరం అన్నారు. ప్రజాపాలన పేరుతోటి అధికారంలోకి రావడానికి మేము కూడా ప్రభుత్వానికి మద్దతు తెలిపి సహకరించాం ఇప్పటికైనా పక్క రాష్ట్రంలో ఇస్తున్న విధంగా 24 వేల రూపాయలు ఇవ్వాలని హెల్త్ ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ మహాసభ ద్వారా వారికి తెలియజేస్తున్నాం మున్సిపల్ కార్మికులు చనిపోతే వారికి ఎలాంటి ఇన్సూరెన్స్ సౌకర్యం గాని ఎక్స్గ్రేషియా గాని లేదు కనీసం కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కూడా ఇవ్వడం లేదు 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్న నిబంధనలను అధికారులు కమిషనర్లు పట్టించుకోవడం లేదని మున్సిపల్ కార్మికుల బతుకులు అన్నమో రామచంద్రా అనే విధంగా కుటుంబాలు అధ్వానంగా ఉన్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పట్ల ఆలోచన చేసి న్యాయం చేయాలని వారు తెలియజేశారు ఈనెల 14 15 రెండు రోజులు రంగారెడ్డి జిల్లా తుర్కపల్లిలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలకు వేలాది కార్మికులు వేలాది కార్మికులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యవర్గ సభ్యులుగా పోశవ్వ, లక్ష్మి, విజయ, భూలక్ష్మి, సుజాత,ఎల్లవ్వ, జి లక్ష్మి, ఎం భూదేవి, భరత్, ఇంకోలా, లక్ష్మణ్, శ్యామల,మూడు మున్సిపల్ కార్మికులు ఈ మహా సభలో పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ డాటా ఎంట్రీ ఆపరేటర్లను యధావిధిగా కొనసాగించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (జనం సాక్షి)**కామారెడ్డి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ డాటా ఎంట్రీ ఆపరేటర్లను తమ ఉద్యోగాలలో యదావిధిగా కొనసాగించాలని కే చంద్రశేఖర్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆరు నెలల పెండింగ్ వేతనాలు అడిగినందుకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఉద్యోగుల తొలగింపు అన్యాయమని,సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు.చంద్రశేఖర్ మాట్లాడుతూ డాటా ఎంట్రీ ఆపరేటర్లు గత కొన్ని సంవత్సరాలుగా నిబద్ధతతో ఆసుపత్రి కి సేవలు అందిస్తున్నారని ఇప్పుడు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వారిని ఉద్యోగాల నుండి తొలగించడం అన్యాయమని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవల్లో వారి పాత్ర కీలకమైనదనీ వారిని తొలగించడం వల్ల దూర ప్రాంతాల నుండి కామారెడ్డి జిల్లా జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగుల సేవలకు అంతరాయం కలుగుతుందనీ ప్రస్తుతం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత ్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు.ఇట్టి విషయాన్ని పట్టించుకునే అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఎవరూ లేకపోవడం శోషనీయమని అన్నారు.ఇప్పటి వరకు సేవలందించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లను తక్షణం తిరిగి విధుల్లో కొనసాగించాలనీ,వేతనాలు మరియు పెండింగ్‌బకాయిలనుతక్షణం చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పిస్తూ శాశ్వత నియామకాలు చేయాలనీ ,భవిష్యత్తులో ఇలాంటి తొలగింపులు జరగకుండా స్పష్టమైన పాలసీ రూపొందించాలనీ,ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేసే కాంట్రాక్ట్ సిబ్బంది అందరికి సమాన హక్కులు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు .లేకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

## మెడికవర్, సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన

**సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) :** సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారిచే సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనీష్ పబ్బ మాట్లాడుతూ ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడటం ఎలా అని చేసి చూపించి, శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే గుండెపోటు నివారణ, ముం దు జాగ్రత్తలు, ఆహార అల వాట్లు తదితర అంశాలపై అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఐల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజలింగం,సభ్యులు చొప్పరి సుమన్,కామని శ్రీకాంత్, ఎలిగేటి రమేష్, ఎలగందుల మల్లేశం, కందుకూరి కుమార్, కొలిపాక రవీందర్, ఉల్లంగుల శ్రీనివాస్,కొమురవెల్లి భాస్కర్,కందుకూరి ప్రకాశ్,రాజేంద్రప్రసాద్, జాన్వీ శ్రీనివాస్, నిట్టూరి శ్రీనివాస్,ఎల్లయ్య, దూడ లింగ మూర్తి, సిరిపురం రమేష్, రామచంద్రం, కొమురయ్య, వెంకటేశం, విజయ్, ప్రశాంత్, సుధాకర్, పరుశురాం, అమీర్ శెట్టి తిరుపతి, రమణ,రామకృష్ణరాజు, రాకేష్, సంతోష్, శ్రీనివాస్,వెంకటేష్ వాకర్ సభ్యులు,మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









## మేడారం, శివరాత్రి జాతరల తర్వాత రాజన్న ఆలయాన్ని మూసి వేయండి

భీమేశ్వర ఆలయంలో భక్తులకు కోసం దాదాపు 3కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన పనులు ఎక్కడికక్కడనే నత్తనడకన సాగుతున్నాయని, ఇప్పటివరకు కోడే కట్టేయడానికి సరైన స్థలం లేదని, ఫ్లోరింగ్ కూడా పూర్తి కాలేదని, ఎలాంటి ఏర్పాట్లు పూర్తికాకముందే భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో వసతులు ఏర్పాటు చేసిన తర్వాతే రాజన్న ఆలయం మూసివేయాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. వసతులు ఏర్పాటు చేయకముందే ఎందుకంత తొందరలో ఆలయాన్ని మూసివేస్తున్నారని దీనిపై సరైన స్పష్టత ఇవ్వాలన్నారు. అలాగే రాజన్న ఆలయం ఎలా అభివృద్ధి చేస్తారో ఇంతవరకు డిపిఆర్ ఇవ్వలేదని దానిపై కూడా స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పాలన అధికారులు, ఆలయ అధికారులు రాజన్న ఆలయ అభివృద్ధి కాలపరిమితి, భీమేశ్వర ఆలయంలో భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసిన తర్వాతనే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజన్న ఆలయాన్ని నమ్ముకుని 5వేల పైగా చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారని మరి వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సొంత నిర్ణయాలు పనికిరావని రాజన్న ఆలయం మన రాష్ట్రానికే పెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతుందని అది గుర్తుంచుకోవాలని తెలిపారు. మూడు నెలల తర్వాతనే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేసి, భీమేశ్వరాలయంలో భక్తులకు సకల వసతులు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, గోలి మహేష్, జోగిని శంకర్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సంపునూరి మల్లేశం, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి, చేపూరి రవీందర్, సత్యనారాయణ రెడ్డి, పోతూ అనిల్ కుమార్, గజ్జల రమేష్, సందీప్, తదితరులు ఉన్నారు.

## జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

○ పార్టీ శ్రేణులకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య పిలుపు

**పెద్దపల్లి,అక్టోబర్ 12(జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ హోదాలో బహుజన్ సమాజ్ పార్టీకి ఏనుగు గుర్తును కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపునిచ్చిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.ఆయన వెంట బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పెగ నరేష్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జి శీపెల్లి కొమురయ్య ఉన్నారు.




## సింగరేణి సీఎండీని కలిసిన ఎస్సీ,ఎస్టీ నాయకులు

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి , కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ఆరెపెల్లి రాంచందర్ హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో సింగరేణి సీఎండీ ఎన్.బలరాంను కలిశారు. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై.. ఇతర సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ముఖ్యంగా సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ ఇంటర్నల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.ఎస్సీ,ఎస్టీలకు రావాల్సిన ప్రమోషన్లలో రిలైజేషన్ ఇవ్వాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇతర ఏరియాలకు బదిలీపై వెళ్లిన లైజన్ ఆఫీసర్ల స్థానంలో నూతన లైజన్ ఆఫీసర్లను ఏర్పాటు చేయాలని, మెడికల్ బోర్డు త్వరలో ఏర్పాటు చేయాలని సూచించారు.ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను స్పెషల్ డ్రైవ్ ద్వారా భర్తీ చేయాలన్నారు.అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ ఆఫీసర్ల ఎస్సీ, ఎస్టీ కార్మికుల సమస్యలను కూడా త్వరగా పరిష్కారం చేయాలని వినతిపత్రంలో తెలిపారు. పై సమస్యలపై సీఎండీ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఎస్సీ,ఎస్టీ కార్మిక సమస్యలు,ఉద్యోగుల సమస్యలు,ఆఫీసర్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## రాజన్న సేవలో సీఎం ఓఎస్డీ

**వేములవాడ (జనంసాక్షి):** ప్రశుద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ.ఎస్.డీ వేముల శ్రీనివాస్ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ముందస్తుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచనంతో స్వాగతం పలికారు. తదుపరి దర్శనం అనంతరం మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు ప్రధాన ఆలయ ఏ.ఈ.ఓ బి.శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ కి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.



## బీజేపీ గల్లి లో మాట, డిల్లీ లో మాట

○ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల రవీందర్ గౌడ్

**సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించి ఉంటే స్టే వచ్చేది కాదని,బీసీ రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని అగ్రవర్ణాల కుట్రవల్లే హైకోర్టు స్టే విధించిందని, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవిందర్ గౌడ్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 9 పై హైకోర్టు స్టే విధించడంపై బీసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఈసందర్భంగా ఆందోళన తెలిపారు. అన్ని పార్టీలకు బీసీలపై ప్రేమ లేదని, కేవలం ఉన్నట్లు నటిస్తూ, బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఎన్నికలు వచ్చిన బీసీలందరూ ఐక్యంగా ఉండి ఎదుర్కోవాలని,పడాల రవీందర్ గౌడ్ సూచించారు.



## దసరా మేళాలో పాల్గొన్న బీసీ నేత పద్మశాలి జిల్లా నాయకులు,వలస నీలయ్య



**సుల్తానాబాద్, అక్టోబర్ 12(జనంసాక్షి) :** హైదరాబాద్ ఎల్బీనగర్ వనస్థలిపురం లో, జరిగినటువంటి దసరా మేలా కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నేత వలసనీల య్య ఆదివారం పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రం, భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, అఖిలభారత ఇంజనీర్స్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగారావు,కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.దసరా మేలా,దసరా తర్వాత ప్రతి సంవత్సరం ఎల్బీనగర్ హైదరాబాద్ సర్కిల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని 23 సంవత్సరాల నుంచి ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇలాంటి మేళాలు నిర్వహించి పద్మశాలీల ఔన్నత్యాన్ని చాటి చెప్పడానికి ఇది ఒక పెద్ద కార్యక్రమంగా, చేపట్టి,ప్రతి ఒక్క జిల్లాలలో కూడా ఇలాంటి మేలాలు ఏర్పాటుచేసి, రాబోయే కాలం లో అధిక సంఖ్యలో పద్మశాలీలు ఎమ్మెల్యేలుగా ఎంపీలు గా,జెడ్పి చైర్మన్, జడ్పిటిసిల్లా మన యొక్క ఔన్నత్యాన్ని చాటి ముందుకు పోవాలని, వలస నీలయ్య కోరారు.

## చదరంగం పోటీల లో సత్తా చాటిన ఆల్ఫోర్స్ విద్యార్థులు

**సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) :** చదువుతోపాటు అన్ని రంగాల్లో ఆల్ఫోర్స్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరుస్తూ ముందుకు పోతున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు.పాఠశాలల క్రీడోత్సవాల్లో భాగంగా ఎలిగేడు మండల కేంద్రంలో జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో నలుగురు విద్యార్థులు తమ సత్తా చాటి ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఎంపికైన విద్యార్థులను ఆదివారం నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణ ఇవ్వడంతో విద్యార్థులు రాటు దేలుతున్నారని వారిని మరింత ప్రోత్సహించినట్లయితే రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలిపారు. ఎంపికైన వారిలో అండర్ 14 బాలికల విభాగంలో శ్రీ వర్షిని యాదవ్, బాలుర విభాగంలో ఎం వాసుదేవ్, అండర్ 17 బాలుర విభాగంలో పి అనిరుద్, బాలికలు విభాగం లో అనన్యలు ఉన్నారు.వీరిని ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.









# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్..!

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్
- కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీఆశ్రమ్ లోనే
- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసబ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అందె జనార్ధన్ ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో అందే జనార్ధన్ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. ఆదివారం జనార్ధన్ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.



# అలయ్ బలయ ఆత్మీయ సమ్మేళన

**ముస్తాబాద్ అక్టోబర్ 12 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అలయ్ బలయ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ నాయకులు జిల్లా వెంకటస్వామి మాట్లాడుతూ బీసీలలో ఐక్యమత్యం పెంపొందించడానికి ఎంతో దోహద పడుతుంది స్థానిక ఎన్నికలు బీసీల సత్త చూపించాలి ప్రతి గ్రామంలో మండలంలో జిల్లాలో బీసీ రిజర్వేషన్లు ఉన్నటువంటి నాయకులు గెలిపించుకునే బాధ్యత బిసి నాయకులదే. బీసీలు రాజకీయ రంగాల్లో , విద్య వ్యాపార రంగాల్లో రాణించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను శాలువలు మేమంటులతో సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఇడుగురాళ్ల సురేష్ గౌడ్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల పరిసరాలు బీసీటీవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలమల లక్ష్మణ్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు కొండ యాదగిరి గౌడ్ మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్ గజ్జల రాజు, బీసీటీవి లక్ష్మీనారాయణ బండారి మల్లేశం, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రావణ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాకాల శ్రీకాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే సత్తయ్య గౌడ్ రామ్ గోపాల్, చెవుల మల్లేశం కృష్ణ హరి తుమ్మ రాజేందర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు

- కరీంనగర్లో స్వయంసేవకుల భారీ కవాతు (పథ సంచలన్)
- వందేళ్లుగా సమాజ , మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్
- విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి, ప్రధాన వక్త అయచితుల లక్ష్మణరావు..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 12 (జనంసాక్షి):** రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు కరీంనగర్లో ఘనంగా జరిగాయి. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ వ్యాప్తంగా ఇటీవల విజయదశమి ఉత్సవం పేరిట చేపట్టిన ప్రోగ్రామ్లు, రూట్ మార్చ్ కార్యక్రమాలన్నీ విజయవంతంగా కొనసాగాయి. సంఘ్ శతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమని పంచ పరివర్తన్ కు పిలుపునిచ్చింది. స్వయంసేవకులు కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, సామాజిక పరివర్తన, పర్యావరణం , పౌర విదుల పట్ల ఆలోచించేలా కార్యక్రమాలపై దిశా నిర్దేశనం చేసింది. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్లో స్వయంసేవకులు ఆదివారం సాయంత్రం భారీ కవాతు ప్రదర్శన చేపట్టారు. శాతవాహన యూనివర్సిటీ రోడ్ లోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నుండి కరీంనగర్ పట్టణంలో పలు ప్రాంతాల మీదుగా రాంనగర్ వరకు రూట్ మార్చ్ (పథ సంచలన్) కార్యక్రమం కొనసాగింది. తదనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మైదానంలో సంచలన్ సమరోప్ (ముగింపు సమావేశం) జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్త గా హాజరైన విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయ చితుల లక్ష్మణరావు మాట్లాడుతూ... సంఘ్ స్థాపకులు డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ ఆత్మవిశ్వాసంతో, దూర దృష్టితో 1925 సంవత్సరంలో విజయదశమి రోజున ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా సమాజ, మాతృ భూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. భారతదేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతే ప్రధాన కారణమని డాక్టర్ జి భావించారని, ఆ దిశలోనే జాతిని సంఘటితం చేసే కార్యానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సమాజ , దేశహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలల నుంచి కావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. సామాజిక స్పృహ, జాతీయ భావన, సంఘటిత దృష్టి, నిస్వార్థం, తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండడం, ఈర్ష ద్వేషం లేకుండా ఉండే వ్యక్తుల నిర్మాణం కోసమే ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఒక గంట శాఖ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వ్యక్తుల్లో పరివర్తన తీసుకురావాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ ఇన్నేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు.సంఘ్ ప్రారంభం నుండి హిందూ సామాజానికి అవసరమైన ప్రతి విషయంలో పనిచేస్తూ వస్తుందన్నారు. హిందూ సమాజంలో మనమందరం ఒకే జాతి వారం అనే భావన నిర్మాణం కావాలన్నారు. హిందుత్వాన్ని మతకోణంలో , రాజకీయ కోణంలో ఆలోచించినంత వరకు ఆర్ఎస్ఎస్ ని అర్థం చేసుకోలేమని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే ఒక ఆరు నెలలు సంఘంలో వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చిన సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ జీ చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్య అతిథి సిద్ధార్థ స్కూల్స్ అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న స్వయంసేవకులు అభినందనీయులన్నారు. దేశానికి ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థ ఎంతో అవసరమన్నారు.

**రూట్ మార్చ్లో.. స్వయంసేవక్ గా కేంద్రమంత్రి బండి సంజయ్..**

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కరీంనగర్లో నిర్వహించిన పథ సంచాలన్ (రూట్ మార్చ్) లో స్వయంసేవక్ గా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి, నగర సంఘ చాలక్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి , కార్యవాహ చామ మహేశ్వర్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,అక్టోబర్ 12 (జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన తోట తిరుపతి కుమారుడు వివాహానికి సరూప గార్డెన్స్కి హాజరైన పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్రెడ్డి నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వారిద్దరి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.



## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

✧ విశ్రాంత జాయింట్ కలెక్టర్ సమిండ్ల తిరుపతి రావు

**సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) :** మండలం లోని, గర్రెపల్లిలో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం కు వచ్చే భక్తుల సౌకర్యార్థం శనివారం గర్రెపల్లి గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సమిండ్ల తిరుపతి రావు సమిండ్ల రాజయ్య, కుటుంబ సభ్యులు గర్రెపల్లి గ్రామంలోని పురాతన దేవాలయాలైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం షెడ్ నిర్మాణానికి విరాళాలం ఇవ్వనున్నట్లు గర్రెపల్లి వాస్తవ్యులు విశ్రాంత జాయింట్ కలెక్టర్ సమిండ్ల తిరుపతి రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే గర్రెపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నిర్మాణం జరిగి అనేక సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కట్టడాలు ఏ మాత్రం దెబ్బతినకుండా అలాగే ఉండడం విశేషమని ఈ ఆలయం శతాబ్దాల చరిత్ర గల ఆలయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# పెద్దపెల్లి జిల్లా కలెక్టర్‌పై మంత్రి వివేక్‌కు ఫిర్యాదు..

గోదావరిఖని, జనంసాక్షి :
పెద్దపల్లి జిల్లాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు విషయంలో అడ్డుపడుతూ కుల వివక్షతో వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక గనుల శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఆదివారం హైదరాబాదులోని మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి నివాసంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ కలిశారు. ఈ సంవత్సరం ఐదో తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఏర్పాట్ల విషయంలో దరఖాస్తు ఇచ్చేందుకు వెళ్లిన దళిత నాయకుల పట్ల కూడా అవహేళనతో మాట్లాడిన కలెక్టర్,జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను పెట్టకుండా 2013 అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన రహదారుల పైన కొత్తగా ఎలాంటి విగ్రహాలు పెట్టొద్దని తీసిన సర్కులర్,ను బూచిగా చూపి,పాత సర్కులర్ ను జిల్లా అధికారులకు పంపిస్తూ, గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమిష్టి కృషితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే వాటిని పెట్టకుండా అడ్డుపడుతున్నారని అందుకు ఉదాహరణ సుల్తానాబాద్ మండలం మంచరామే ప్రధాన సాక్ష్యం అని మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు, 2013 నుండి ఇప్పటివరకు రాష్ట్రంలో పెద్దపెల్లి జిల్లాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విగ్రహాల ఏర్పాటు విషయంలో ఎలాంటి ఆటంకాలు కలగలేదని పెద్దపెల్లి జిల్లాలో మాత్రం జిల్లా కలెక్టర్ కుల వివక్షతతోనే వ్యవహరిస్తున్నారని, తన ద్వారా కలెక్టర్ వ్యవహార తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రి జి.వివేక్ వెంకటస్వామి కి విజ్ఞప్తి చేశారు.





## తెలంగాణలో మహాత్మునికి ఘన నివాళులు..

### ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజు..

గోదావరిఖని, జనంసాక్షి :
జాతిపిత మహాత్మాగాంధీ 156వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జాతీయస్థాయిలో యువన్ సేవా ఫెలోషిప్-2025 కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్త కార్యక్రమంగా స్వీకరించి దీనిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి 9 వరకు ఘనంగా నిర్వహించారు.8 జిల్లాలలో వరంగల్, హనుమకొండ, జనగామ, హైదరాబాద్, కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లిలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐదువేల నుంచి ఏడు వేల మంది విద్యార్థిని,విద్యార్థులు హై స్కూల్ స్థాయి,డిగ్రీ,ఇంటర్‌స్థాయి యువత ముఖ్యంగా జాతీయ సేవా పథకం వాలంటీర్స్ పాల్గొన్నారు. యువతకు ముఖ్యంగా చిత్రలేఖనం,వ్యాసరచన, వక్తృత్వ, వీడియో సందేశ కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతులను అందించారు.అదేవిధంగా తెలంగాణ గాంధీ స్మారక నిధి హైదరాబాద్ అందించిన మహాత్మాగాంధీ జీవిత చరిత్ర సాహిత్యాన్ని దాదాపుగా పదివేల మందికి పంచారు.వీటితో పాటుగా రక్తదాన శిబిరములు,స్వచ్ఛభారత్, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం,శాంతి ర్యాలీలు, యువతకు దేశభక్తి పాటలు శిక్షణ,కమ్యూనిటీ ఆటలపై శిక్షణ,సర్వధర్మ ప్రార్థనలను, యోగ, ధ్యానంపై శిక్షణ నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజు నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. పూర్తిస్థాయిగా 500 మంది కార్యకర్తలు ఇందులో పనిచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కోలగాని శ్రీనివాస్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బోయిని రాజేందర్, నీఫా ఎగ్జిక్యూటివ్ మెంబరు సరోజ, జనగాం జిల్లా అధ్యక్షులు గుండేటి పరశురాం, అదేవిధంగా నరేష్‌కుమార్,ఉత్తమ్ సంతోష్, లక్ష్మణ్, సాయిశ్రీ, కులదీప్,విద్యాసాగర్,గొల్లి తిరుపతి, రాజశేఖర్, వివిధ కళాశాలల జాతీయ సేవ పథకం ప్రోగ్రాం అధికారులు,వాలంటీర్స్, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు ఎంతోమంది ఈ కార్యక్రమంలో పాల్గొని మహాత్మునికి ఘన నివాళులర్పించారు.

## నిరుపేద గర్భిణీకి పోషకహారం అందజేత..

గోదావరిఖని, జనంసాక్షి :
'నీడ' సంస్థ దాతకరణ్ లావణ్య దంపతుల ముద్దుల కుమార్తె కీర్తిక పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక ఇంద్రనగర్‌కాలనీకి చెందిన నిరుపేద గర్భిణీ సేవంతకి సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్‌గౌడ్ చేతులమీదగా పోషకహారం, పండ్లు అందించారు.ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ దాతకరణ్ యూనియన్ బ్యాంకు ఉద్యోగి నీడ సంస్థ తరుపున 12 వ పేద గర్భిణీకి ఇంద్రనగర్ అంగన్వాడీ-2కి చెందిన సేవంత ఏడు నెలల గర్భిణి డెలివరీ అయ్యేవరకు దత్తత తీసుకొని ప్రతినెలా పోషకహారం, పండ్లు అందిస్తున్నామని తెలిపారు.దీనిద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలకి జన్మనిస్తారని వారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యావంతమైన సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ బృహత్తర కార్యక్రమానికి ఇలాంటి నిరుపేదలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, అంగన్వాడి టీచర్ శారద, గుర్రం సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## 'ఖని'లో ఉత్సాహంగా సాగిన కరాటే టోర్నీ..

గోదావరిఖని, జనంసాక్షి :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్)కరాటే సెలక్షన్స్ గోదావరిఖని పట్టణంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే సెలక్షన్స్ పట్టణంలోని సింగరేణి ఆర్‌సిఓ ఏ క్లబ్‌లో నిర్వహించారు. కరాటే సెలక్షన్స్, టోర్నమెంట్‌ను రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం ప్రారంభించారు. పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల్, సిరిసిల్ల జిల్లాలకు చెందిన వందలాదిమంది కరాటే క్రీడాకారులు టోర్నమెంట్‌లో పోటీపడ్డారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లేశం క్రీడాకారుల నిర్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ నుండి శారీరకదా ఆరోగ్యాన్ని పెంపొందించడంతోపాటు ఆత్మ రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్ కరాటే శిక్షణ ఇప్పిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కరాటే సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో జిల్లా పేరును నిలబెట్టి అత్యధిక పథకాలు సాధించాలని క్రీడాకారులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఎస్జిఎఫ్ సెక్రెటరీ కనుకుంట్ల లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్,శోభ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రెటరీ తగరపు శంకర్, స్టేట్ సీనియర్ రెఫరీ రచ్చ శ్రీనివాస్,భవాని, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధులు తౌడబోయిన రాజ్‌కుమార్, కొయ్యడ శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ మాస్టర్స్ వడ్డేపల్లి సురేష్, కరాటే శ్రీనివాస్, పసునూటి శంకర్, చందు, వడ్డేపల్లి షైనీ, లక్ష్మణ్, మంతిని కొండ్ర నాగరాజు, సురభి వేణుగోపాల్, మన్నన్, జగిత్యాల పవన్, సురభి అన్వేష్ ,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ఐల విజయ్‌కుమార్, జావిద్, ఖాజాబీ, శ్రీనివాస్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలకు చెందిన వందలాది మంది కరాటే క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఆత్మీయ సమ్మేళనం

కోనరావుపేట(జనంసాక్షి):
నిజామాబాద్ యెల్లమ్మ దేవాలయంలో కోనరావుపేట ప్రీమియర్ లీగ్ క్రీడాకారుల కోసం యువ నాయకుడు సింగం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గత శుక్రవారం ముగిసిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూ.20వేలు , రన్నర్‌అప్ జట్టుకు రూ.10వేలు నగదు బహుమతులు సింగం ప్రసాద్ అందజేశారు.క్రీడాకారులను మరింత ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కోనరావుపేట మండలంలోని ప్రతిభావంతులైన యువతను గుర్తించాలనే సంకల్పంతో సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు సింగం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి యువకుడికి దేవుడు ప్రత్యేక ప్రతిభను ఇస్తాడు. కొందరికి క్రికెట్‌లో, మరికొందరికి వాలీబాల్, కోకో, కబడ్డీ వంటి క్రీడల్లో నైపుణ్యం ఉంటుంది. అటువంటి ప్రతిభావంతులను నేను ఎల్లప్పుడూ ప్రోత్సహించడానికి, సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాను. మన ప్రతిభను చూపించి మన కోనరావుపేట మండలానికి మంచి పేరు తీసుకురావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సహచరుడి కూతురి పెళ్లికి మిత్రుల ఆర్థిక సాయం

గోదావరిఖని, జనంసాక్షి :
దాదాపు 35 సంవత్సరాలు పనిచేసి మృతి చెందిన సింగరేణి విశ్రాంత కార్మికుడు జహీద్ కుమార్తె వివాహం సందర్భంగా ఓసీపీ-1 డ్రాగ్‌లైన్ ఉద్యోగులు మానవతను చాటుకున్నారు. రూ.65,500ను సమకూర్చి ప్రతినిధులు, మాజీ డీజీఎం కొత్త కిషన్, ఆపరేటర్ చంద్రపాల్ చేతులమీదుగా ఆదివారం గోదావరిఖని అశోక్‌నగర్‌లోని జహీద్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి పనిచేసిన సహచరుడి కుటుంబం పట్ల బాధ్యతగా భావించి, అందరం సమిష్టిగా ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.సహకరించిన డ్రాగ్‌లైన్ ఉద్యోగులకు వారు కృతజ్ఞతలు తెలుపగా, కుటుంబ సభ్యులు తమకు ఆర్థిక సహాయం అందించిన వారికి దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డ్రాగ్‌లైన్ ఆపరేటర్ రామ్మోహన్, జహీద్ కుటుంబ సభ్యులు ఇజాజ్ అమేనా, ఖయ్యుమ్, జెబా తబస్సుమ్ ఉన్నారు.

